# సింగిల్ పేజీ కథలు

## మానవత్వం పరిమళించింది

"ఏవండోయ్ శ్రీవారూ! ఎంతసేపూ ద్రేనా? సెలవురోజున కూడా ఇల్లు, పెళ్లాం, ల్లలూ గుర్తురారా? ఏమిటో అంత గాఢనిద్ర" ంటూ శ్రీమతి మేలుకొలుపుకి మెలుకువ వచ్చి రా గడియారం కేసి చూస్తే ఎనిమిది గంటలైంది.

"అబ్బా అప్పుడే తెల్లారిపోయిందా!" అంటూ ళ్లు విరుచుకుని మంచం మీంచి లేచాడు మోహన్. ఈరోజు ఆదివారం కదూ!" అనుకుంటూ న్యూస్ పర్ చూస్తూ హాల్లోకొచ్చి కూర్చుని, ఆలోచనలో డిపోయాడు.

ఇంతలో అక్కడికొచ్చిన ప్రణవి "ఎంతసేపూ పర ్యానమేనా? కాస్త ఈ లోకంలోకి వద్దురూ!" ంటూ అతనికో కప్పు అందించి, పక్కనే కూర్చుని ఫీ సిప్ చేయసాగింది.

"ఏమిటోయ్, తెల్లారింది మొదలు నీ సుప్ర ాతం" చిన్నగా ఆమెని విసుక్కుంటూ మాట మార్చి ఇంతకీ ఈరోజు నీ నివేదన ఏమిటో చెప్పు" ంటూ ఆమె వైపు తిరిగాడు.

ప్రణవి కాస్త బెట్టుచేస్తూ "నేనేమీ చెప్పను" ంటూండగానే నిద్రలేచి వచ్చిన స్వీటీ బుడి బుడి డకతో "మమ్మీ మమ్మీ" అని పిలుస్తూ దగ్గరికొ ్చింది.


స్వీటీ వాళ్ల కలల పంట. ఇప్పుడిప్పుడే మాటలు ర్చుకుంటున్న ఏడాదిన్నర వయసున్న తన ూతుర్ని కాసేపు ముద్దులాడి "ఇప్పుడే వస్తాను, ాడీ దగ్గరుండు" అని చెప్పి పాలు కలిపేందుకు ంటగదిలోకి వెళ్లింది.

స్వీటీని ఒళ్లో కూర్చోపెట్టుకున్న మోహన్ కాస్త రధ్యానంగానే వున్నాడు. పాపకి పాలు కలిపి తీసు ొచ్చిన ప్రణవి, భర్తను అప్పుడు గమనించింది. "లేచి ప్పటినుంచీ చూస్తున్నాను, అయ్యగారు ఎందు ంత దీర్ఘాలోచన చేస్తున్నారు? ఏమిటి సంగతి?" ని ఆమె అడిగేసరికి మోహన్ కంగారుపడిపోయి ళ్లు నమిలాడు.

ఆ విషయం ప్రణవికి ఎలా చెప్పాలి? చెబితే ఎలా యాక్ట్ అవుతుంది అని మథనపడుతున్నాడు. చివ కి ఆ విషయం ఆమెకి చెప్పాలనే నిర్ణయించుకు ్నాడు. "టిఫిన్ చేశాక అలా ఎక్కడికైనా వెళదాం, నీతో కొంచెం మాట్లాడే పని వుంది" అంటూ బాత్రూంలోకి వెళ్లిపోయాడు.

ఒక మల్టీ నేషనల్ కంపెనీలో మోహన్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. చక్కని ఉద్యోగం, అనుకూలవతి అయిన భార్య, ముద్దులు మూటగట్టే కూతురు. తనకు జీవితంలో ఇంతకన్నా కావలసింది ఇంకేముంది?

ఎప్పుడూ ఒక్కలాగే ఉంటే అందులో కొత్తదనం ఏముంటుంది? తమ జీవితంలో కూడా చిన్న చిన్న గిల్లికజ్జాలు, బెట్టు చేసి మళ్లీ కలిసిపోవడాలు మామూలే. సంసార సరిగమల్లో ఇలాంటి గిల్లికజ్జాలు ఆటవిడుపులే!



పాపను తయారుచేసి, తనూ రెడీ అయి హాల్లోకి వచ్చి "మేం రెడీ" అంటూ మోహన్ చెవిలో కేక వేసి మరీ చెప్పింది ప్రణవి. అతను ఇబ్బందిగా మొహం పెట్టి వాళ్లతో పాటు బయటికి నడిచాడు.

★ ★ ★

గండిపేట పార్కులో ఒకచోట కూర్చున్నారు మోహన్, ప్రణవి.

అక్కడికి సమీపంగా ఉన్న ఉయ్యాల బల్లమీద కూర్చుని ఊగుతూ కేరింతలు కొడుతున్న పాప అమ్మానాన్నల వైపు చూస్తూ చెయ్యి వూపుతోంది.

ఇంతకన్నా మంచి సమయం దొరకదని తను ప్రణవికి చెప్పాలనుకున్నది చెప్పేయాలనుకున్నాడు మోహన్. కానీ ఎలా చెప్పాలో తెలియలేదు. కొన్ని క్షణాలు సంశయిస్తూనే గడిపాడు. అది ఆమె గమనించి అడిగింది. "ఏమిటండీ... ఆఫీసులో ఏదైనా సమస్యా?... స్నేహితురాలిని, సహధర్మచారిణిని. నాకు చెప్పడానికి ఎందుకు సంశయిస్తారు?"

ఇంకేమీ ఆలోచించకుండా అసలు విషయం ఆమెకి చెప్పాడు మోహన్. తను కాలేజీలో చదువుకునే రోజుల్లో జాహ్నవి అనే అమ్మాయిని తను ప్రేమించిన విషయం, పరిస్థితుల కారణంగా తమ ప్రేమ పెళ్లివరకూ వెళ్లక తాము విడిపోవడం... అన్నీ వివరంగా చెప్పాడు.

"ఇప్పుడేమిటి సమస్య?" ఏమీ అర్థం కాక అడిగింది ప్రణవి.

"అనుకోకుండా ఒకరోజు జాహ్నవి నాకు ఎదురుపడింది. ఉండబట్టలేక పలకరించాను. ఆమెకి పెళ్లయింది. కానీ వాళ్ల పరిస్థితి ఏమీ బాగోలేదు. ఆర్థికంగా బాగా చిదికిపోయారు. వాళ్ల దయనీయమైన పరిస్థితి చూసి నాకే జాలేసింది. వాళ్లని ఆదుకోవాలని వుంది. కానీ నీకు చెబితే ఏమంటావో అని సంశయిస్తున్నాను" అని మోహన్ అసలు విషయం చెప్పేసరికి, భర్త ఉన్నతమైన వ్యక్తిత్వానికి ప్రణవి ఆశ్చర్యపోయింది.

"మీ నిజాయితీ నాకు తెలుసు. ఎలాంటి సంశయాలు పెట్టుకోకుండా వాళ్లకి సహాయం చేయండి.

"నాకెలాంటి అభ్యంతరం లేదు" అని భార్య చెప్పేసరికి మోహన్ ఆనందం పట్టలేకపోయాడు.

వెంటనే వెళ్లి ఎ.టి.ఎం నుంచి డబ్బు తీసి పట్టుకెళ్లి జాహ్నవికి ఇచ్చాడు మోహన్. కొద్దిరోజుల్లోనే ఆమెకి ఒక మంచి ఉద్యోగం కూడా ఇప్పించాడు.

భర్తలోని మానవత్వానికి అతనికి మనసులోనే శెల్యూట్ చేసింది ప్రణవి.

- మాధురి (రామంతపూర్)

★ ★ ★

## వచ్చిన కోడలు నచ్చింది



ఎందుకోగానీ సుప్రియకి మనస్తత్వ శాస్త్రం అంటే చాల ఇష్టం. అందుకే ఆమెకి సైకాలజీలో ఎక్కువ మార్కులు వచ్చేవి. పెళ్లయి అత్తవారింటికి వచ్చినప్పుడు కూడ ఆమెకి సైకాలజీ సబ్జక్ట్ బాగా ఉపయోగపడింది. తన భర్త, అత్తమామల మనస్తత్వాన్ని ఆమె బాగా అవగాహన చేసుకుంది. దానికి తగినట్టు తను నడుచుకునేది.

మామగారు పదవీ విరమణ చేసిన తర్వాత ప్రస్తుతం రచనావ్యాసంగంలో వున్నారు. ఆయన రచనలు అన్నీ స్త్రీ పక్షపాతంగా రాసినవే. స్త్రీ పట్ల ఆయనకున్న గౌరవ మర్యాదలు గొప్పవే. ఇక భర్త విషయం. ఆయనకి స్త్రీలంటే చాల చిన్నచూపు. ఆడవారిని చులకన చేస్తూ మాట్లాడటం ఆయన నైజం. అత్తగారు మాత్రం చాలా మంచి మనిషి. ఆమె పాటలు బాగా పాడతారు. ఎదుటివారి మనసును నొప్పించే పని ఆమె ఎన్నడూ చేయరు.

ఏ ఇబ్బందులు లేకుండా రెండు కుటుంబాలు ఆ ఇంట్లో ఉండొచ్చు. అత్తవారిల్లు అంత పెద్దది. తాతల నాటి సంపద. మామగారికి తన ఆధునిక భావాలు నచ్చినట్టు తెలిసి సుప్రియ సంతోషపడింది.

కొద్దిరోజుల తర్వాత ఒక వాటా అద్దెకిస్తే బాగుంటుందని మామగారికి సూచించింది ఆమె. వెంటనే ఆయన 'ఇల్లు అద్దెకు ఇవ్వబడును' అని బోర్డు పెట్టించారు. అది చూసి చాలామంది వచ్చారు. ఎవరికి అద్దెకివ్వాలో ఆమెనే నిర్ణయించమని ఆ బాధ్యతని సుప్రియకి అప్పగించారు.

ఇంట్లో వాటాని ఎవరికి అద్దెకివ్వాలని ఒకరోజు భర్తని అడిగింది. భర్త శేఖరం స్త్రీ ద్వేషి కాబట్టి తను అనుకున్నట్టే ఒంటరి స్త్రీలకు ఇవ్వొద్దని చెప్పాడు. బ్యాంకు ఆఫీసర్స్‌కి ఇస్తే నెల నెలా అద్దె కచ్చితంగా ఇస్తారని, అద్దెకున్నవాడు అందరికీ ఉపయోపడాలంటే డాక్టర్లకి ఇస్తే మంచిదని ఓ ఉచిత సలహా చెప్పాడు.

ఒకరోజు తూనికలు-కొలతల అధికారి, అతని భార్య వచ్చి ఇల్లు తమకి ఇమ్మని అడిగారు. తన మామగారు రచయిత, అత్తగారు గాయకురాలని విన్న అతని భార్య వాళ్లని ఆదర్శంగా తీసుకోవాలని పొగిడింది. అది సుప్రియకి నచ్చి ఇంట్లో వాటాని వారికే అద్దెకిచ్చింది.

రెండురోజుల్లోనే ఆ వాటాలో దిగారా దంపతులు సూర్యం, కల్యాణి. కొద్దిరోజుల్లోనే ఆమె సుప్రియకి ఎంతో ఆత్మీయురాలైపోయింది. తన మామగారి రచనలు తెచ్చి ఆమెకిచ్చింది. ఆ చనువుతో కల్యాణి ప్రతి ఆదివారం సుప్రియ అత్తగారి దగ్గర సంగీతం నేర్చుకుంటోంది.

★ ★ ★

ఒకనాడు రేషను షాపు నుంచి పంచదార, గోధుమలు, పామాయిల్, కిరోసిన్ తెప్పించింది సుప్రియ.

అప్పుడే ఆమెకో ఆలోచన వచ్చింది. కల్యాణి వాళ్ల దగ్గర అన్నిరకాల తూనికరాళ్లు వుంటాయి కాబట్టి, తను తెప్పించిన సామాను తూసి చూడాలనిపించింది.

వెంటనే రేషన్ షాపునుంచి తెప్పించినవన్నీ తూయించింది. కల్యాణి, సుప్రియలు ఇద్దరూ ఆశ్చర్యపోయారు. ప్రతి తూకంలోనూ కిలోకి వంద నుంచి రెండు వందల గ్రాముల తరుగు వుంది. ఇంత మోసం చేస్తున్న రేషన్ షాపువాడి మీద వాళ్లిద్దరికీ చాలా కోపం వచ్చింది.

భర్తకి చెప్పి ఆ మోసం అరికడతానని సుప్రియకి హామీ ఇచ్చింది కల్యాణి.

★ ★ ★

ఆ మర్నాడు తూనికల అధికారి తన సిబ్బందితో వెళ్లి రేషన్ షాపువాణ్ణి కంగారుపెట్టాడు. ఆ షాపులో వున్న తూనిక రాళ్లన్నీ పరీక్షించి, ఆ దొంగతూకం రాళ్లను స్వాధీనం చేసుకుని, అతని లైసెన్స్‌ను రద్దు చేయించాడు.

ఈ మోసం కనిపెట్టిన కల్యాణి భర్తను ఆ చుట్టుపక్కల వాళ్లంతా అభినందించారు. ఇదంతా చేసింది సుప్రియ అని చెప్పేసరికి వాళ్లు ఆమెని ప్రశంసించారు.

సుప్రియ మామగారికి పట్టలేనంత ఆనందం కలిగింది. "స్త్రీ ఆలోచన ఉన్నతమైంది, ఆదర్శవంతమైంది..." అంటూ సుప్రియను పొగిడారు. స్త్రీ ద్వేషి అయిన ఆమె భర్త శేఖరం కూడ ఆమెను మెచ్చుకునే సరికి అది చూసి ఆ కుటుంబ సభ్యులంతా ఆశ్చర్యపోయారు.

ఇంట్లో వారితో పాటు ఆ వార్డులో జనమంతా సుప్రియని పొగుడుతుంటే ఆమె అత్తగారు కూడ సంతోషపడిపోయారు. ఆ విధంగా ఆ కోడలు ఆ ఇంట్లో అందరికీ నచ్చింది.

-గాదె సుగుణ (బరంపురం)